ప్రపంచానికే ఆదర్శప్రాయుడు గాంధీజీ

అంబర్‌పేట గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, బీఆర్ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, మోర శ్రీరాములు ముదిరాజ్ తదితరులు

అంబర్‌పేట, అక్టోబర్ 2: అంబర్‌పేట నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబర్‌పేటలోని గాంధీ బొమ్మకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే నల్లకుంటలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకల్లో ఆ పార్టీ సీనియర్ నాయకులు హరినాథ్‌రెడ్డి, కట్టెల సుభాష్ తదితరులు పాల్గొన్నారు. తిలక్‌నగర్ గాంధీ బొమ్మ వద్ద టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్, ఏడెల్లి సత్యనారాయణ తదితరులు గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు.

ప్రాణత్యాగాల ఫలితంతో..

తెలుగు యూనివర్సిటీ: దేశ ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నేడు జీవనం సాగిస్తున్నారంటే ఎందరో త్యాగధనుల వీరోచిత పోరాటాలు, ప్రాణత్యాగాల ఫలితమేనని ప్రముఖ విద్యావేత్త, రచయిత డాక్టర్ లక్ష్మణాచార్యులు అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని సైరాస్ స్వచ్ఛంద సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులను పంపిణీ చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్, సైరాస్ ట్రస్టు సభ్యులు తేజ పాల్గొన్నారు.

బాపూఘాట్‌లో..

మెహిదీపట్నం: కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ బాపూఘాట్‌లో బుధవారం జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. బాపూఘాట్‌లో సీఎం రేవంత్ రెడ్డితో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,పొన్నం ప్రభాకర్,తుమ్మల నాగేశ్వర్ రావు,ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్‌గౌడ్, మాజీ ఎంపీలు కె.కేశవరావు,వి.హనుమంతరావు, ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్, మేయర్ గద్వాల విజయలక్ష్మిలతో కలిసి గాంధీకి నివాళులర్పించారు. అంతకు ముందుగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గాంధీజీకి నివాళులర్పించారు.

అహింసా మార్గంలో..

సుల్తాన్‌బజార్: అహింసా సిద్ధాంతాలను పాటిస్తూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి సాధించిన గొప్ప దేశ భక్తులు మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిలు. దేశ చరిత్రపై చెరగని ముద్ర వేశారని టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ కొనియాడారు.బుధవారం వారి చిత్ర పటాలకు నాంపల్లి గృహకల్ప ఆవరణలోని హైదరాబాద్ జిల్లా శాఖ కార్యాలయంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ కార్యదర్శి ఎస్ విక్రమ్‌కుమార్,అసోసియేట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్,కోశాధికారి బాలరాజు,ఉపాధ్యక్షులు కురాడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాపూఘాట్‌లో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తదితరులు

అంబర్‌పేటలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు జె.దశరథ్ తదితరులు

పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేసిన వక్తలు

గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నల్లకుంట డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

అంబర్‌పేట గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు, కాంగ్రెస్ నాయకులు

అన్నదానం: గాంధీ జయంతిని పురస్కరించుకుని పురానాపూల్ చౌరస్తాలో ఆర్యవైశ్య సంఘం పురానాపూల్, కార్వాన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సంఘం ఐపీపీ యాద శ్రీనివాస్ గుప్తా, కూర జయరాములు గుప్తా, ఉడుత శ్రీనివాస్ గుప్తా తదితరులు. –అబిడ్స్

టీఎన్జీవో జిల్లా కార్యాలయంలో మహాత్మా గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేనీ

కోఠిలోని సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి దవాఖాన ఆవరణలో గాంధీజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దవాఖాన ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ జాలెం అనురాధ, డీఎంహెచ్ డాక్టర్ జ్యోతి,వైద్యులు,స్టాఫ్ నర్సులు,వైద్య సిబ్బంది – సుల్తాన్‌బజార్,అక్టోబర్ 2

బతుకమ్మ సంబురాలకు ఆహ్వానం

బతుకమ్మ సంబురాలకు హాజరుకావాలని మంత్రి సీతక్కను ఆహ్వానిస్తున్న వైశ్య కార్పొరేషన్ చైర్మన్ సుజాత,వీబీజీఎఫ్ ప్రతినిధులు

కాచిగూడ,అక్టోబర్ 2: వాసవీ బంధన్ గ్లోబల్ ఫౌండేషన్(వీబీజీఎఫ్)వనితా విభాగ్ ఆధ్వర్యంలో ఈ నెల 5న సాయంత్రం 5 గంటలకు సరూర్‌నగర్ జ్యోతిక్లబ్‌లో నిర్వహించే బతుకమ్మ సంబరాలకు హాజరుకావాలని మంత్రి సీతక్క, వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాతను బుధవారం వీబీజీఎఫ్ ప్రతినిధులు ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో మడిపడిగె రాజు, ప్రసన్న, నీల విజలక్ష్మి,కె.వాసంతి, ఇ.వావ్య, శ్రీలత, సారిక తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల అందజేత

కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ బుధవారం తన కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేశారు. – మెహిదీపట్నం అక్టోబర్ 2

శ్రీరామ పట్టాభిషేకానికి ఆహ్వానం

అబిడ్స్, అక్టోబర్ 2: విజయ దశమి రోజున జరిగే విజయదశమి వేడుకలలో పాల్గొనాలని హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయను రామాయణ్ మేళా చీఫ్ కన్వీనర్ గోవింద్ రాఠి ఆయన నివాసంలో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోవింద్ రాఠి మాట్లాడుతూ ఈ సంవత్సరం కూడా రామాయణ్ మేళా కార్యక్రమాన్ని ఈ నెల 3 నుంచి 12 వరకు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గిరిదారిలాల్ డాగా పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఈఎన్‌టీ దవాఖానలో పరిసరాలను ఊడ్చుతున్న కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్

అబిడ్స్, అక్టోబర్ 2: స్వచ్ఛ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్వభావ్ స్వచ్ఛత– సంస్కార్ స్వచ్ఛత కార్యక్రమాన్ని కోఠిలోని ఈఎన్‌టీ దవాఖానలో నిర్వహించారు. ఈ సందర్భంగా జాంబాగ్ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ పాల్గొని పరిసరాలను ఊడ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖుష్బూ గుప్తా, నెహ్రూ యువక్ కేంద్ర హైదరాబాద్ కో ఆర్డినేటర్ అమర్‌సింగ్, నాయకులు అమర్‌సింగ్, రామకృష్ణ, జగపతి, అనిల్ యాదవ్, అజ్జు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న కార్పొరేటర్ ఉమ

పుట్‌పాత్‌పై మహిళ మృతి

కాచిగూడ,అక్టోబర్ 2: అనారోగ్యంతో పుట్‌పాత్‌పై ఓ మహిళ మృతి చెందింది.కాచిగూడ అడ్మిన్ ఎస్సై డి.సుభాశ్ తెలిపిన వివరాల ప్రకారం గుర్తుతెలియని వ్యక్తి(55)కాచిగూడ రైల్వేస్టేషన్ ఇంజినీరింగ్ కార్యాలయం పుట్‌పాత్‌పై బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖాన మార్చురీకి తరలించారు. వివరాల కోసం 871266 0542లో సంప్రదించాలని అడ్మిన్ ఎస్సై కోరారు.

మేస్త్రీ అదృశ్యం

రమేశ్ (ఫైల్)

కాచిగూడ,అక్టోబర్ 2: తాగుడుకు బానిసైన ఓ మేస్త్రీ అదృశ్యమయ్యాడు. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం రత్నానగర్‌కు చెందిన రమేశ్(42) మేస్త్రీ. కొంతకాలంగా తాగుడుకు బానిసై గత నెల 29న ఇంట్లోంచి వెళ్లిన రమేశ్ ఇప్పటికి రాకపోవడంతో కలత చెందిన భార్య, కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో భార్య శోభ బుధవారం కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఇంట్లోంచి రమేశ్ వెళ్లే సమయంలో ఎరుపు రంగు చొక్క, భార్య ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మహిళ అదృశ్యం

శ్యామల (ఫైల్ ఫొటో)

మెహిదీపట్నం, అక్టోబర్ 2 : భర్తతో గొడవ పడి ఇంట్లో నుంచి ఓ గృహిణి బయటకు వెళ్లి అదృశ్యమైన ఘటన హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మల్లేపల్లి అజ్జల్‌సాగర్‌కు చెందిన శ్యామల (36) గత నెల 25న ఇంట్లో భర్త కృష్ణతో గొడవ పడి ఇంట్లో నుంచి వెళ్లి పోయింది.ఎక్కడ వెతికినా లాభం లేకపోవడంతో కుటుంబసభ్యులు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

జలమండలి ఆధ్వర్యంలో 90 రోజుల ప్రణాళిక

–సీవరేజీ వ్యర్థాల తొలగింపు..ఇంకుడు గుంతల ఏర్పాటు: ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, అక్టోబర్ 2 : భూగర్భ జలాల పెంపు, సీవరేజీ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీగా చేయడమే లక్ష్యంగా జలమండలి అక్టోబర్ 2 నుంచి 90 రోజుల పాటు ప్రత్యేక ప్రణాళికను చేపట్టింది. అందుకుగానూ షిల్ట్ గ్రాబర్ విత్ మినీ ఎయిర్‌టెక్ మిషన్లను మంజూరు చేసింది. అంబర్‌పేట నియోజకవర్గంలోని ఐదు డివిజన్లకు ప్రతి డివిజన్‌కు ఒక మిషన్‌ను అందించింది. దీని ద్వారా మ్యాన్‌హోల్‌లో నిండిన మొత్తం షిల్ట్‌ను ఒకేసారి బయటకు తీస్తుంది. మనుషుల ప్రమేయం లేకుండా పని జరిగిపోతుంది. దీన్ని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ బుధవారం నల్లకుంట డివిజన్‌లోని నరేంద్రపార్కు వద్ద డివిజన్ కార్పొరేటర్ వై.అమృత, జలమండలి జీఎం రామకృష్ణ, డీజీఎం విష్ణువర్ధన్‌రావు, మేనేజర్ రోహిత్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీవరేజీ ఫ్లో ఫ్రీ సిటీ, భూగర్భ జలాలు పెంచడమే లక్ష్యంగా 90 రోజుల ప్రత్యేక కార్యాచరణను జలమండలి అధికారులు చేపట్టారని తెలిపారు. ప్రతి ఇంటితో పాటు అపార్ట్‌మెంటు వాసులు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్, సీనియర్ నాయకుడు విజయేంద్రసాగర్, పార్కు ప్రెసిడెంట్ రాజేందర్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, మెంబర్ మోహన్‌రెడ్డి, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

షిల్ట్ గ్రాబర్ విత్ మిని ఎయిర్‌టెక్ మిషన్‌ను నల్లకుంట నరేంద్ర పార్కు వద్ద కార్పొరేటర్ వై.అమృతతో కలిసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

మూసీ పరీవాహక బాధితుల ఆందోళన

సీఎం రాక ముందే

బాధితులను వెళ్లగొట్టిన పోలీసులు

కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల నిరసన సెగలు ఆగడం లేదు. బుధవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా లంగర్ హౌస్ బాపూఘాట్ వద్ద మూసీ పరీవాహక ప్రాంతాల బాధితులు ఆందోళనకు దిగారు. సీఎం రేవంత్‌రెడ్డి బాపూఘాట్‌లో గాంధీకి నివాళులర్పించడానికి రాకముందే ఈ ఘటన జరగడంతో అప్రమత్తమైన పోలీసులు బాధితులను ఆటోలలో బలవంతంగా అక్కడి నుంచి తరలించారు. –మెహిదీపట్నం

చిరు వ్యాపారుల ఆన్‌లైన్ పోస్టర్ ఆవిష్కరణ

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జయేష్ రంజన్ తదితరులు

అబిడ్స్, అక్టోబర్ 2: చిరు వ్యాపారులకు లెట్స్ గో ఆన్‌లైన్ సేవల పోస్టర్‌ను తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరు వ్యాపారులు ఆన్‌లైన్ వ్యాపార కార్యకలాపాలను నిర్వహించేందుకు తక్ష ఎక్స్ ఆన్‌లైన్ ప్రైవేట్ లిమిటెడ్ ఏడాది ఉచితంగా సేవలు అందించడం గొప్ప విషయమన్నారు. తక్ష ఆన్‌లైన్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వాహకులు జై తపాడియా, విజయ్ తపాడియా, అనిల్ మాల్ పానిలతో కలిసి జయేష్ రంజన్ మాట్లాడుతూ సాంకేతిక , ఆధునిక పరిజ్ఞానం ఉపయోగపడుతుందని కొనియాడారు. దాదాపు ఏడువేల మందికి పైగా చిన్నా చితక వ్యాపారులు, దుకాణ దారులకు డిజిటల్ పద్ధతిన వసతి కల్పిస్తున్నామని, ఇందుకు గాను నగరంలోని పలు కళాశాలల యాజమాన్యాలతో ఒప్పందం కుదుర్చుకుని వారి విద్యార్థులను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దానోత్సవ్ పేరిట అక్టోబర్ 2 నుంచి కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ తోష్నివాల్, లక్ష్య మహేశ్వరిలు పాల్గొన్నారు.

వాటర్ వర్క్స్‌కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

అబిడ్స్, అక్టోబర్ 2: వాటర్ వర్క్స్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు వాటర్ వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు రాంబాబు యాదవ్ పేర్కొన్నారు. యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ యూనియన్ ఏర్పడినప్పటి నుంచి కార్మికులు, ఉద్యోగులు, అధికారుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జి లక్ష్మీనారాయణ కార్మికుల సంక్షేమం కోసం నిస్వార్థంగా సేవలను అందిస్తున్నారని కొనియాడారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ ఉదయ్ కుమార్, షబ్బీర్, పి వినయ్ కుమార్, డి యాదగిరి, కె గణేష్, మన్సూర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాగ్‌అంబర్‌పేట రెడ్‌బిల్డింగ్ చౌరస్తాలో స్వచ్ఛతా దివాస్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, బీఆర్ఎస్ సీనియర్ నేత బి.వెంకటరెడ్డి, నాయకులు

స్వచ్ఛతా దివాస్‌లో భాగంగా..

గోల్నాకలో స్వచ్ఛతా దివాస్‌లో పాల్గొన్న కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్, డీసీ మారుతీ దివాకర్, ఏఎంఓహెచ్ హేమలత

ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి మంత్రి పొన్నం ప్రభాకర్

మెహిదీపట్నం, అక్టోబర్ 2 : భూగర్భ జలాల పరిరక్షణకు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం మెహిదీపట్నం సరోజినిదేవి కంటి ఆస్పత్రిలో ఇంకుడు గుంతల నిర్మాణ పనులను మంత్రి పొన్నం ప్రభాకర్ , మేయర్ గద్వాల విజయలక్ష్మి,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్‌లతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ,జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ,ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మోదిని పాల్గొన్నారు.

సరోజిని దేవి కంటి ఆస్పత్రిలో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు

రవీంద్రభారతిలో..బతుకమ్మ సంబురాలు

బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్న పర్యాటక , సాంస్కృతిక శాఖ సెక్రటరీ వాణి ప్రసాద్ తదితరులు

రవీంద్రభారతి,అక్టోబర్ 2: తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తొమ్మిదిరోజుల పాటు నిర్వహించే బతుకమ్మ సంబురాలు బుధవారం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు.ఈ బతుకమ్మ సంబురాలను పర్యాటక , సాంస్కృతి శాఖ సెక్రటరీ వాణి ప్రసాద్, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్మన్ ఆలేఖ్య పుంజాల, రవీంద్రభారతి సిబ్బంది హేమలతారెడ్డి, శ్రవంతిలు బతుకమ్మ సంబురాలను వైభవంగా ప్రారంభించారు.

మధుపార్క్ రిడ్జ్ అపార్టుమెంట్ ఆవరణలో..

హౌసింగ్ బోర్డు పార్క్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

సాయిఐశ్వర్య కాలనీలో ..

వేర్వేరు ఘటనలో ఐదుగురు అరెస్ట్

మెహిదీపట్నం, అక్టోబర్ 2 : యువత గంజాయి మత్తుకు బానిసలు కాకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామని దక్షిణ ,పశ్చిమ మండలం డీసీపీ చంద్రమోహన్ అన్నారు. బుధవారం సాయంత్రం మెహిదీపట్నం దక్షిణ,పశ్చిమ మండలం డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం..హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయిని విక్రయిస్తున్న నలుగురిలో ముగ్గురిని పోలీసులు పట్టుకోగా మరొకరు పరారయ్యారు. వీరి వద్ద నుంచి 144 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ బహిరంగ మార్కెట్‌లో రూ. 30 లక్షల వరకు ఉంటుందన్నారు. మహారాష్ట్రకు చెందిన పర్వాన్ గంజాయి అమ్ముతాడు. ఇతడి వద్ద నగరంలోని మల్లేపల్లికి చెందిన సయ్యద్ అబ్దుల్లా, అనస్ షేక్,ఇర్ఫాన్ రాజ్ షేక్‌లు గంజాయి తెచ్చి ఇక్కడ అమ్ముతున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్,హబీబ్‌నగర్ పోలీసులతో కలిసి దాడి చేసి పట్టుకున్నారు.

మరో కేసులో.... గంజాయితో తయారయ్యే హాష్ ఆయిల్‌ను అమ్ముతున్న ముఠాలో ఒకరిని అరెస్ట్ చేసి రూ. 20 లక్షల హాష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్న ఘటన ఆసిఫ్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మరొకరు పరారీలో ఉన్నట్లు డీసీపీ చంద్రమోహన్ తెలిపారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దక్షిణ,పశ్చిమ మండలం డీసీపీ చంద్రమోహన్,టాస్క్ ఫోర్స్ అడిషనల్ డీసీపీ అందె శ్రీనివాస్,ఆసిఫ్‌నగర్ ఏసీపీ విజయ్ శ్రీనివాస్‌లు

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు దేవాలయాలు ముస్తాబు

అంబర్‌పేట, అక్టోబర్ 2: దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు అంబర్‌పేటలోని పలు అమ్మవారి దేవాలయాలు ముస్తాబయ్యాయి. ఈ నెల 3 నుంచి 12 వరకు నవరాత్రులు జరుగనున్న నేపథ్యంలో అమ్మవారి ఆలయాలను విద్యుత్ కాంతులతో అందంగా ముస్తాబు చేశారు.

అంబర్‌పేట మహంకాళి అమ్మవారి అలంకరణలు..

3న శ్రీబాలాత్రిపుర సుందరిదేవి , 4న శ్రీగాయత్రిదేవిగా,లక్ష కుంకుమార్చన, అన్నదానం, 5న శ్రీఅన్నపూర్ణ దేవిగా, అన్నదానం, 6న శ్రీమహాగౌరీదేవిగా, 7న శ్రీలలితా త్రిపురసుందరి దేవిగా, 8న శ్రీమహాలక్ష్మీదేవి అలంకారము, లక్ష పుష్పార్చన, అన్నదానం, 9న శ్రీసరస్వతి దేవి , 10న శ్రీదుర్గాదేవిగా, సద్దుల బతుకమ్మ, 11న శ్రీమహిషాసుర మర్ధినీదేవి , మున్సిపల్ గ్రౌండ్‌లో దాండియా, 12 శనివారం శ్రీరాజరాజేశ్వరిదేవి అలంకరణ, దసరా నవరాత్రి ఉత్సవాలు, ఎంసీ హెచ్ గ్రౌండ్‌లో రావణ దాహనం, దసరా సమ్మేళనం ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

బర్కత్‌పురలో ..

కాచిగూడ: జై భవానీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 3 నుంచి 12 వరకు బర్కత్‌పుర చమన్ వద్ద 33వ విశాల్ నవరాత్రి మహోత్సవ్ వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు రాజ్‌కుమార్ విగ్, నిర్వాహకులు తోట రఘునాథ్‌రావు,పి.సుధాకర్‌రావు,ఎ.సూర్యప్రకాశ్ సింగ్,పోతంశెట్టి సురేశ్ తెలిపారు.